# ప్రేమాభిక్ష

సి. హనుమంతశాస్త్రి



"నాలుగేళ్ళనుంచీ యూనివర్శిటీలో ఉంటూ కనీసం ఒక్క అమ్మాయి నన్నా ప్రేమించలేదా!"

అని ఓ అందమైన సాయంకాలం, నీరెండలపచ్చటి కాంతులు వాళ్ళవీపుల్ని వెలిగిస్తుంటే, బీచ్‌లో ఇంత నాజూగ్గా కాకపోయినా ఇంకే అర్థం వచ్చేట్టు అడిగాడు, ఆరోజే అక్కడికి వచ్చిన నారాయణరావు వెంకటచలాన్ని.

గాలి చల్లగా వీస్తోంది. పక్షులు ఇంటికి పోతున్నాయి. సముద్రం హోరుమంటోంది. దూరంగా సముద్రంలోకి మురుగునీటిని వదుతున్న కాల్వెక్కు గొట్టంలోంచి వాసనలు అప్పుడప్పుడు గాలిపాటున వాళ్ళనిపరామర్శిస్తున్నాయి. చుట్టూవున్న ఇసకగుట్టల్లో మోనజైట్ తాలూకు నల్లని చారికలు బొమ్మల్ని చూపెడుతున్నాయి. ఆకాశం చాలాచోట్ల బాగా ఉన్నిపట్టిన గొర్రెతోలులాగుంది. ఆ సమయంలో బసవరాజులాంటి కవికుమారుడెవడన్నా అక్కడుంటే, అమాంతం ప్రకృతిమీద ఓ మధుర కావ్యాన్ని రచించేవాడే. లేక పోయెట్స్‌లో సమానమైన కీర్తిని ఏమో అదృష్టంబాగుంటే నోబుల్ ప్రైజునికూడా కొట్టేయక ఊరుకుంటాడా అనే ధర్మసందేహం వాళ్ళిద్దర్లో కలుగక పోలేదు.

**అంతటి రమణీయమైన సంధ్యవేళ,** సముద్రం కెరటాలు హోరుమంటూ శ్రమపడి తోసేదు తెల్లటి నురుగుని వాళ్ళ కాళ్ళదగ్గరికి చేరుస్తూంటే, డాల్ఫిన్స్‌నోస్ మీది కాంతి కిరణాలు అప్పుడే నిమిషానికి ఆరుసార్లు ప్రదక్షిణం ప్రారంభించాక, వాళ్ళిద్దరూతప్ప వేరొకరులేని ఆ ప్రశాంత వాతావరణంలో సదరు ప్రశ్న వేశాడు నారాయణరావు. ఆ దెబ్బతో చలం కాసేపు 'శూన్యం'గా— అచ్చం కథల్లోలాగానే — 'శూన్యం'లోకి చూశాడు.

"అవునండీ! హైస్కూలు పిల్లకాయలు, కాలేజీల్లోకి అప్పుడే అడుగుపెట్టిన కుర్రకుంకలే దారుణంగా ప్రేమించేస్తూంటే, అన్ని హంగులూ పెట్టుకుని ఇన్నేళ్ళొక్కడున్న మీరు తమాషాకన్నా ఒకర్ని ప్రేమించలేదా!" మళ్ళీ అడిగాడు నారాయణరావు.

వెంకటచలం వికృతమొహం చేశాడు. అతనడిగేధోరణి చూస్తే 'యాక్టురాత్' హైస్కూలు కుర్రాళ్లు చేయగలిగినపని నువ్వు చేయలేకపోయావనే' నింద మోపుతున్నట్టు, హేళన చేస్తున్నట్టు అనిపించింది. కాలెండరుబొమ్మల్లో గాంధిగారితలకాయకి నాలుగువేపులా బుద్ధుడు, క్రీస్తు, భారతమాత, మహావిష్ణువు నిలబడినట్టు, చలంచుట్టూ దేవదాసు, ఖయిస్, సతీసావిత్రి, వాళ్ళవూరు హైస్కూల్లో మొన్న మొన్నే చిన్నపెజా ప్రేమాయణం నడిపి పార్లమెంటుకు పోటీ చేయదగినంత ఖ్యాతి, కీర్తి అర్జించుకున్న ఒక సుభాష్‌చంద్రబోసు చటుక్కున నిలబడి వాళ్ళ అనుభవాల తాలూకు అభిప్రాయాల్ని సూక్తులుగా వప్పచెప్పుతున్నట్టు అనిపించింది. నిజానికి తానీ ఇరవై వసంతాలు గడిచిన జీవితంలో, ఇరవైమందిని కాకపోతేపోయె కనీసం ఇద్దరినైనా ప్రేమించలేదా! సిగ్గు సిగ్గు!

చలం మాట్లాడకపోవడంతో, నారాయణరావే తిరిగి మొదలుపెట్టాడు:

"జేవిడ్ జాన్ వెంకటేశ్వర్లుని చూడండి: కులమత భేదాలు పాటించకుండా, రాజారామమోహనరాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్...మరి, కందుకూరి వీరేశలింగం లాంటి మహామహుల అడుగుజాడల్లో వాళ్ళ జూనియర్ సుందరాంబాల్ని ఫోనులో ప్రేమిస్తున్నాడు, రెండు నెల్లనుంచి. మనలో మనమాట, ఆ అమ్మాయికి గ్రామర్ నోట్సుకూడా మధ్యమధ్య డిక్టేట్ చేస్తూంటాట్ట. సరే, జేబున్నీసాకి, మహమ్మద్‌బీన్‌కి ఏనాటినుంచో జరుగుతున్న వ్యవహారం ఎలాగూ వుంది. ఈమధ్య ఇద్దరూ కలిసి సినిమాలకికూడా వెళ్తున్నారు. యింకా స్వామి - రాణి, చౌదరి-చిరంజీవిని...... యిలా ఎందరో!"



తలా ఆమాటలేం వినిపించుకునే పరిస్థితిలో లేడు. అతనిహృదయంలో రెండు హైడ్రోజను బాంబులు, మూడు అగ్ని పర్వతాలు పేలినంత రభస జరుగుతోంది. బోలెడు సిగ్గు పడిపోయాడు, తన అసమర్థతని తెలుసుకుని. ఎంత అవమానం!

## ప్రేమాయణం

పైకి, బింకంగా రావుని వెక్కిరిస్తున్నట్టు, "అసలు ప్రేమంటే ఏమిటోయ్!" అన్నాడు.

నారాయణరావు తడుముకున్నాడు. నిజానికి అత నంతనుముందీ విషయంపైన అంతగా ఆలోచించలేదు. స్వతహాగా, గాలి కబుర్లలో ఆట్టే నమ్మకంలేని మనిషి.

"యిన్ని యింగ్లీషు, తెలుగు సినిమాలు చూస్తున్నావు; నీకు తెలియకపోడమేమి

---


# చర్మకారుడు - బుడతలు



పూర్వం ఒక చెప్పులు కుట్టేవాడు ఉండేవాడు. అతడు ఎంతో న్యాయస్థుడు. దురదృష్టం! పాపం, ఒకదినం వాడిదగ్గర ఒక జతజోళ్లకు సరిపోయే చర్మం మాత్రమే ఉంది. ఆరాత్రి విచారిస్తూ పడుకున్నాడు. తెల్లవారింది, ఆశ్చర్యం! చర్మానికి బదులు అందంగాకుట్టిన జోళ్లజత ఉంది. రెట్టింపు ధరకు దాన్ని అమ్మి రెండు జతలకు సరిపోయే చర్మం కొన్నాడు. మర్నాడు రెండు జతలు తయారై ఉన్నాయి. ఇల్లా కొంత కాలం గడిచింది. అతడు భాగ్యవంతుడయాడు.

ఒక రోజున పెట్టిన చర్మం పెట్టినట్టే ఉంది. ఏం చెప్మా! అని ఆరాత్రి మొగుడూ పెళ్ళామూ ఒక మూల దాక్కొని చూస్తున్నారు.


నిశరాత్రివేళ ఇద్దరు బుడతలు మెల్లిగా వచ్చి అటు ఇటు చూచి కోపంతో వెళ్ళిపోయారు. మాదిగవానిభార్య "వాళ్లుఏమైనా బహుమానాన్ని ఆశిస్తున్నారేమో" అంది.

తరువాత రెండు రాత్రిళ్లు మంచిమంచి వస్త్రాలు ఆభరణాలు అక్కడ పెట్టారు. అంగుష్ఠంగాళ్లు అవి ఏమీ ముట్టుకో లేదు. "ఓహో వాళ్లు తెలుసు వాళ్లను ఎల్లా సంతోష పెట్టాలో" అని వాని భార్య ఆరాత్రి ఒక అందమైన ప్యారీవారి బిళ్లల డబ్బాను చర్మందగ్గర పెట్టింది. ఇక చూడండి! మర్నాడు ఉదయం జోళ్లజతలు తయారై ఉన్నాయి. ప్యారీ వారి బిళ్లల డబ్బాతో బుడతలు మాయమైపోయారు.



నీతి:

Parry's ప్యారీవారి బిళ్లలతో అన్నిరకాలవారిని సంతోష పెట్టవచ్చు



ప్యారీవారి బిళ్లలు ఎంతో రుచికరమైనవి! శుభ్రమైనవి. పుష్టికరమైనవి. పిల్లలకూ పెద్దలకూ ఎంతో ఇష్టం!

(తయారీ: ప్యారీస్ పెక్షనరీ లిమిటెడ్, మద్రాసు.

పోయేది!"


చలం మరింత చిక్కుల్లో పడ్డాడు. "నీమా ప్రేమకి అసలు ప్రేమకి తేడా ఉంది లేవోయ్!" అన్నాడు సణుక్కుంటున్నట్టు.

"తేడా ఏముంది? ప్రేమించడమంటే కాలక్షేపం. యీ కొండగుట్టమీదపడి నాలుగయిదేళ్లు ఒకటే వరసని రాతిగోడలు, మొద్దుమొహాలు చూస్తూ గడపడం—ఎంత కష్టం! ఎంతికష్టం! పరాంకుశాన్ని చూడు, పక్కెల్లనుంచీ అల్సారేస్, ఉల్సారేస్ అంటూ రిసెర్చి చేస్తున్నాడు. పదంగుళాల దళసరి కళ్లద్దాలు తగిలించాడు. ఎవరు మాట్లాడినా మొదటిసారి అర్థం చేసుకోలేడు. ఎప్పుడూ పరధ్యానం. నడిచి వస్తూకూడా గాల్లో అంకెలు వేసాడు వేళ్లుతిప్పుతూ, పెదిమలుఆడిస్తూ...ఇందుకా యిక్కడికి వచ్చింది! యిలా పిచ్చాళ్లయిపోడానికా!...ఒక అందమైన అమ్మాయి, కొంచెం ప్రేమ! అప్పుడప్పుడు ఫోన్‌కాల్సు. వీలయితే ఒకటి రెండుసార్లు సినిమా. చివర్న యాన్యువల్ డిన్నర్ నాడు నీతో ఫెయిర్ గెస్టు! ఏంవోయ్! ఎంత రిలీఫ్! తల్చుకుంటేనే యింత తీయగా ఉంటోందా! మరి నిజంగానే యిదంతా జరిగిందనుకో, అప్పుడెల్లా ఉండేది? అందుకే ఎవడో అన్నాడు "తీయని బాధా లోలి ప్రేమా" అని. ఓపికుంటే నువ్వూ అలాంటిమాటలు నాలుగు నేర్చుకో. ఎందుకైనా మంచిది, నాలుగైదు విరహ గేయాలు భట్టీ వెయ్యి..."

చీకటి తెరలు చాలా దట్టంగా అలుముకున్నాయి. హాస్పిటలు డౌను నుంచి హాస్టలుకి సైలెంగా నడిచివస్తున్న కుర్రాళ్ళు సముద్రపు ఒడ్డున యీ రెండు నీడలూ ఏవో అయివుంటాయని గంపెడాశతో దగ్గిరగా వచ్చి చూసి పట్టలేని నిరుత్సాహంతో గబగబా దూరంగా వెళ్లిపోతున్నారు. సముద్రం కెరటాలు ఒకటి రెండడుగులు ముందుకి పాకుతున్నాయి. చీచి కొండమీద [illegible] తోరణాల్లాగ వేలాడుతున్నా[illegible]

[illegible] మెల్లిగా చలాన్ని ఆలోచనల్లోంచి లేపి, పైకి లేపాడు. చలం లక్ష టన్నులు మించిన గుండె బరువుతో, యిసకలో దిగిపోతున్న కాళ్ళని మెల్లిగా పైకీడ్చుకుంటూ గదికి బయల్దేరాడు. అతని హృదయంలో ఒక లక్ష నక్షత్రాల మాటలు, ఒక కోటి జలపాతాల పాటలు, శతకోటి సముద్రతరంగాల ఘోషలు వినపడుతున్నాయి. మెస్‌లో కూడా మూగగానే ఉండిపోయాడు చలం. 'భూతాన్ని' గురించిన పశ్చాత్తాపం, భవిష్యత్తుపైన అనుమానం సందేహం అతన్ని కలచివేస్తున్నాయి.

గదికి వెళ్లాక బట్టలు మార్చుకుని సిగరెట్టు ముట్టించి టెర్రేస్ పైకి నడిచాడు, భవిష్యత్తుని గురించిన ఆలోచనల్తో మెదడంతా



చిత్రకారుడు — శ్రీ జె. సత్యనారాయణ (జగదల్‌పూర్)

నిండుకోని. చుట్టూ లైట్లు భూమ్మీద నక్షత్రాల్లాగా ఉన్నాయి. హాస్టలు గదుల్లోంచి కుర్రాళ్ల వెర్రికేకలు, వెకిలినవ్వులు, క్రింద మెస్‌లో కడుగుతున్న ప్లేట్లు, గ్లాసుల చప్పుడు లయవిరుద్ధంగా వినవస్తున్నాయి. చలం టవల్లో మొగమొకసారి గట్టిగా తుడుచుకుని వెనక్కి వంగి పిట్టగోడమీద చీకట్లో కూర్చున్నాడు.

"హాలో చలం, ఏమిటిగిరాకీ; యీరోజిలా వచ్చావు. సినిమాకి పోలేదా!" చీకట్లో ఒక శబ్దం అతన్ని పలకరించింది.

"ఎవరది, రాజూ!......ఒక్కడివేనా, యింకెవరన్నా ఉన్నారా!"

"అఁ, నేనొక్కణ్ణే. ఏం?"

చలానికి ప్రాణం లేచివచ్చింది. ఈ రాజుగాడికి చందమామ, నక్షత్రాలు, మేఘాలు, మెరుపులు, రైన్‌బోలు లాంటి వాట్ల భాష వచ్చు. వాడి అప్లయిడ్ మెకానిక్స్‌నోట్సు నిండా బోలెడంత కవిత్వం ఉంది చిన్న చిన్న కాగితం ముక్కల రూపంలో. చందమామ, నక్షత్రాలు మొదలైనవన్నీ ప్రేమ ప్రాక్టికల్‌కి అవసరమట! కాబట్టి యీ రాజుని పట్టుకుంటే పని జరుగుతుందనే దృఢనిశ్చయానికి వచ్చినవాడై, చలం—

"ఒరేయ్, రాజూ నేనొక గట్టి చిక్కులో పడ్డారా. నువ్వు నా ఆప్తమిత్రుడివనుకొని నీతో చెబుతున్నాను. యిందులోంచి బయటపడేమార్గం నువ్వే చెప్పాలి" అన్నాడు.

రాజుకి నిజంగా ఆశ్చర్యం వేసింది. "నీలాంటి ఉమర్ ఖయ్యాంకి చిక్కేమిట్రా!"

"అలా అనకు నీ మీద గంపెడాశతో ఉన్నాను. ఇప్పుడు నీ రూంకి వద్దామనుకుంటున్నా నసలు. నీ సహాయం చాలా అవసరం."

"ఇంతకీ ఏమిటోయ్ నీ చిక్కు! అంత ప్రమాదం నీకేమొచ్చిం దిప్పుడుకి?"

"ప్రేమించాను......కాదు, కాదు... యింకా ముందు ప్రేమించాలి."

"ఎవర్నినోయ్!" గట్టిగా అరిచాడు రాజు.

"నువ్వలా కొరకొరచేయకప్పాతే. ఎవర్ని ప్రేమించేదీ యింకా నిర్ణయం చుకోలేదు. నీ సలహాకి తగిన ప్రాముఖ్యం యీయాలనుకుంటున్న ఈ విషయంలో కూడా. కాని, నువ్వు చేయాల్సిన అసలుపనేమంటే, యీ ప్రేమ మోటారుని స్టార్ట్ చేసి వదలాలి. యిహ తర్వాత దానంతటదే లక్ష అర్థ ప్రయాణంతో గిర్రున తిరిగిపోతుంది."

"నువ్వు ప్రేమించతగ్గదేది యిక్కడ చదువుతున్న అమ్మాయిల్లా, బయటివాళ్ళనా, లేక సినిమా తారల్నా!"

"అబ్బే, దూరం పోతే ఎలాగరా! ఇక్కడి వాళ్ళనే."

"గైడ్ దూరమయితే ఎవళ్ళో చెప్పకో ముందు. అందులో కొంతమంది యిప్పటికే ఎంగేజ్ అయివుంటారు. నువ్విక్కడికొచ్చాకా లేట్ కమర్ వే!"

"ఎవర్ని ప్రేమించాలనే విషయం నాకొదిలేసి, ఎలా ప్రేమించాలన్నది చెప్పు కొద్దిగా."

"అదే మరంటిరా! నాలుగురోజులపాటు నీ గాబర్డీన్లు, షార్క్ స్కిన్లు పెట్టెల్లోపెట్టేసి లాల్చీలు పైజమాలు పైకి తియ్యి. రోజుకొకసారి గీసేబదులు వారంరోజులకొకసారి గడ్డాన్ని గీయవు. తలకింత క్రీము పట్టించి అంత ముద్దగా దువ్వడం మానేసి. యీ ఏడు రోజులూ నీ బుర్రమీది వెంట్రుకలకి పూర్తిస్వాతంత్ర్యం యిచ్చెయ్యి. ఆవేశంతో నీ తీర్థకి తగినట్టుగా రోజుకి కనీసం పదిసార్లయినా, అమెకేసి చూస్తూ తిరుగు. ఎనిమిదోరోజు శుభ్రంగా మాసినగడ్డంతో తయారయి, ఓ బ్రహ్మాండమైన ప్రేమ

లేఖ రాసి పట్టుగొల్సి ఆమె కిచ్చెయ్యి. అంతే..."

"ఆమె ఒప్పుకోకపోతే!"

"ఒప్పుకోకేం చేస్తుందిరా బద్రినారాయనా! నీ అయిదడుగుల ఎనిమిదింబావు అంగుళాల పొడుగు పర్సనాలిటీ, కందిపిలకరంగు దేహచ్ఛాయ, చూసి రంభ, ఊర్వశి, మేనక లాంటివాళ్లు లక్షమంది క్యూలో నిలబడి ప్రేమయాజర్లు అందిస్తారూ! ...... అంతగా ఒప్పుకోలేదనుకో, జానేదో! మంజు కాని కాకపోతే కంపాలత! వెంకమ్మ కాకపోతే మరో బుచ్చమ్మ. యీ వారంరోజుల్లో నీ జీవితగ్రంథంలో ముడుపుపెట్టేసి మళ్ళీ మరోకరిలో ఓనమాలనుంచీ మొదలెట్టు."

వెంకటచలం తీవ్రంగా ఆలోచించసాగాడు. ప్రేమించడం యింత సింపులయితే తన కింతవరకూ యీ ఐడియా ఎందుకు తట్టలేదా అని తపన తీవ్రంగా అతన్ని వేధించింది. కొద్దిసేపు ఆలోచనల గొడుగును మూసి, రాజాకి దగ్గరగా జరిగి గొంతుతగ్గించి అన్నాడు.

"ఓకేయ్ రాజా! ఆ ప్రేమలేఖ పెట్టే నువ్వే డిక్టేట్ చెయ్యాల్రా... కొంచెం సింపిల్ గా ఉండాలిసుమా! నేనే వ్రాసుకోవాలి!"

# ప్రేమాయణం

రాజా నవ్వుకుని అలాగే నన్నాడు.

...... ...... ......

రోజూ అతికష్టంమీద ఎంతో బద్ధకంగా ఏడున్నరకుదయించే సూర్యుడు ఆరోజు ఓగంట ముందుగానే చలం ఆకాశంలో ఉదయాద్రిని దాటివచ్చాడు. ఏడూ పదికల్లా కర్మంముగించుకుని లాల్చీ, పైజమా, శిగివ జుట్టుతో కాలేజివైపు పోతున్న అతన్ని చూసి ప్రక్కగదులవాళ్లు, ప్రక్కబ్లాకుల వాళ్లు అంతా "హరా రా!" అని యింగ్లీషులో ఆశ్చర్యపోయారు. చలం ఒక నిశ్చయానికి వచ్చాడు, రాత్రంతా ఆలోచించి – ఆరోజు కాలేజీ ఆవరణలో తనకెవరు ముందుకనబడితే ఆ అమ్మాయినే ప్రేమించెయ్యాలని.

"ఎక్కడికిరోయ్! తెల్లారకుండా పడిపోతున్నావు?–పల్లకాల్లోకేనా?" నవ్వుతూ అడిగాడు వెంకట్రావు, చలం యిచ్చేసమాధానాన్ని కూడా అనుభవంమీద ఊహించేసి.


"కాదు, ప్రేమించడానికి" తెల్ల మొహం పెడుతున్న వెంకట్రావుమీదికి గర్వంగా ఓ చూపుచూసి సాగిపోయాడు చలం ముందుకి.

ప్రొద్దుటి క్లాసులకి లేడీస్టూడెంట్సుని తెచ్చే మొదటిబస్సు అప్పుడే కాంపస్‌లో ఆగింది. ఆగడంతోనే గులాబీరంగు సిల్కుచీర కట్టిన యువతీమణి యొకర్తు, ఒక చేతిలో పుస్తకాలు, మరోచేత్తో బస్సుచొచ్చలు పట్టుకుని మందమందంగా అడుగులు వేస్తూ దిగింది.

"యురేకా!"అని గట్టిగా లోపలనే అరుచుకున్నాడు చలం. "యీమె నా ప్రేయసి, ఊర్వశి" అనుకున్నాడు నిశ్చయంగా. (తల క్రిందికి దించుకుని కళ్లు పైకెత్తి చూస్తూ దిగుతూన్న ఆమెని ఆ క్షణంలో చూసాక చలం, "అరె, యీమె కూడా అచ్చంగా బాపూ బొమ్మలాగే ఉందే" అని కూడా అనుకున్నాడు). కండక్టర్ యీల వేయడంతో బస్ కదిలింది. ఆమె ఒక్కతే దిగింది. మెల్లగా వెయిటింగ్ రూంవైపు నడవసాగింది.

వెనకనున్న వెంకటచలానికి రాజా సలహా ప్రకారం ఆమెఎదుట ఎలాపడాలో తెలిసిందిగాదు. కాసేపటికి గుండెలు కూడదీసుకుని గబగబ అడుగులువేస్తూ ఆమెను దాటివెళ్లాడు. కొద్దిఅడుగులు ముందుకు వెళ్లి ఆమె మొగంలోకి తీక్ష్ణంగా చూశాడు. ఆమె ఉలిక్కిపడి యితనివంక కళ్లు తిప్పే సరికి "ఒకటి" అన్నాడు చలం.


## ఖచ్చితమే లెక్కకు వస్తే



యంత్రాలకు అవసరమగు విడి భాగములను త్వరగా ఉచితముగా సానపెట్టుటకు శ్రేష్ఠమైన నైపుణ్యం గల సానరాళ్లు తప్పనిసరి ముఖ్యం.

కార్బొరండమ్ యూనివర్సల్ వారు రకరకాల సానరాళ్లు, ఇతర సానబట్టే పరికరాలు తయారుచేస్తారు. ఇవి మంచి వస్తువులను చౌకగా త్వరగా తయారుచేయుటకు పెద్ద పెద్ద సంస్థలకు ఉపయోగపడుతున్నాయి. విశిష్టతలోగాని, నిర్వహణలోగాని కార్బొరండమ్ యూనివర్సల్ వారి బాండెడ్ అబ్రెజివ్‌లను మించినవి లేవు.

నేడు 36 అంగుళాలవరకు వ్యాసంగల పెద్ద పెద్ద సానరాళ్లను తయారు చేసి సరఫరా చేయగలుగుచున్నాము. ఈ విధంగా మా ఖాతాదారులకు అన్ని శ్రేణులలోను విట్రిఫైడ్ & రెసినాయిడ్ సానరాళ్లను అందజేస్తున్నాము.

బాండెడ్ అబ్రెజివ్‌లు, సాన చక్రాలు, సెగ్మెంటులు, అరగదీయు ఇటుకలు, పుల్లలు, సానరాళ్లు, వాల్వ్ గ్రైండింగ్ కాంపౌండు వగైరా.

కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు : 52/53, జహంగీర్ స్ట్రీటు, మద్రాసు 1. టెలిఫోను : 2941 (4 లైనులు). కార్ఖానా : తిరువత్తియూర్.

డిస్ట్రిబ్యూటరు : విలియం జాక్స్ అండ్ కంపెనీ లిమిటెడ్ కలకత్తా-1, బొంబాయి-1, మద్రాసు-1, న్యూఢిల్లీ, బెంగుళూరు 1, కాన్‌పూర్

ప్రత్యేకమైన వాల్వీకి మాత్రము : మెస్సర్స్ హెచ్. ఎస్. జాక్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, 24, రాంపార్ట్ రో, బొంబాయి.

వడివడిగా ముందుకు వెళ్ళాక, వెనక్కి తిరిగి వచ్చేస్తూ ఆమె ప్రక్కగా, ఆమె వంకే చూడసాగాడు. ఆమె కిదేం అంతు చిక్కక పోస్తలు వెనకాల కాపరం ఉంటున్న మహానుభావులు ఎవరో దారితప్పి యిటు వచ్చారేమోనని సందేహంతో కలవరపడినదై యితనివంకే పరిశీలిస్తూ చూడసాగింది.

"రండు" అన్నాడు చలం.

ఆ సాయంకాలం ఆమె బస్ ఎక్కబోతూంటే, కాంటీన్ నుంచి వస్తూ "పది" పూర్తి చేశాడు చలం. ఆ రాత్రి నిశ్చింతగా నిద్రపోయాడు, నియమం ప్రకారంగా నిర్వహింపబడినదానికి సంతృప్తితో.

తన స్వర్గానికి నిచ్చెనమెట్లు, ఏడు మాత్రమే! అందులో అప్పుడే ఒకటి గడిచి వెళ్ళాడు. రోజు ఆశతో అతని గుండె నిండుకుండయింది.

ఏడురోజులు మరో ధ్యాస లేకుండా, సినిమాలు కూడా మానేసి, ప్రేమవ్రత మాచరించాడు చలం. అనుకోకుండానే అతనిలో మహాప్రేమికుడి తేజస్సు వచ్చేసింది. నల్లగా గుబురుగా పెరిగిన గడ్డం, రేగిన జుట్టుతో యితను కనబడగానే, ప్రతివాడూ "ఏరోయ్, ప్రేమ పిచ్చిలో పడ్డావేమిటి?" అనడం ప్రారంభించాడు. చిన్న సైజు వేదాంతిలాగా చిన్ననవ్వు నవ్వి, తనలో రాజు కెన్నో కృతజ్ఞత లందజేసుకున్నాడు, చలం.

ఆ రోజు ఆఖరు రోజు. రేపే తన ప్రేమ ప్రయోగానికి ఫలితం తెలుస్తుంది. రాజుని ఏకాంతంలోకి తీసుకెళ్ళి, "ఓ మాంచి ప్రేమ లేఖ వ్రాయరా!" అని ఆదేశించాడు చలం.

"గేయం రాయమంటావా, వచనం చాలు, రా!" అడిగాడు రాజు.

"ఓరి, నా లవ్ కి పొయిట్రీ ఎందుకురా? వీజీ సింపిల్ గా నాలుగు ముక్కలు ప్రోజు లోనే రాసెయ్! లేకపోతే అదీ యిదీ కొంచెం మిళాయించు. మొత్తానికి నువ్వు రాసినట్టుండకూడదు, నేను రాసినట్టుండాలి."

"అయితే కానుకో." అంటూ రాజు ఓ పుస్తకం తీసి కాపీ చెయ్యడం మొదలు పెట్టాడు.

"ప్రేయసీ, ప్రేయసీ!

ప్రియుడనే ప్రేయసీ. వేయి కన్నులతోటి వెదుకుచున్నానే, నల్ల మేఘాలలో నాయమా దాగంగ తల డిలవో, నన్ను దలచి రావో! మెఱుపువై కనిపించి యరనిమిషంలో మబ్బుతెరలలో దాగితివా! తళుకుమని మించి వలపు వెల్లవ ముంచి, వలపించి మాయమై వనట గూర్చితివా!

ఓ మధువమ స్తకమకుటమాణిక్యరాణి! ఓ నవసాంధ్యసమయమల్లీ మనోజ్ఞ కుసుమ కామిని! నాటి రుచిసంధ్య చీకటికాటుకల విలీనమైపోవు తారరోదున నీవు నగము విద్యుల్లతలో గ్రమ్మ స్వప్నమటులు గడచి పోతివి. అపురూపేని మమత, విచ్ఛిన్నమైపోవు తీక్షణవిరతితోడ, మాసికొనిపోవు శూన్య హృత్పుటముతోడ, ఘంటాపథమ్ము నడుమ పరువిడి అట్టే నిలబడినాడ! ఆ నిగూఢ ప్రశాంత సంధ్యాదురంతగర్భకుహారాంతరమ్ముల గలచిపోవు శ్రమ భవదీయ మంజీర కటక గానరవముచే తిమిరమ్ము సాంద్రతర మయ్యె. ఆ యగమ్య తమస్సాంద్ర యవనికాంతరంపు టేకాంతమునబడి యీ క్రమ క్రమ స్తమిత నూపురారవాహ్వానములను వెంటనంటి, నా హృదయము వెడలిపోయె.

అసరణి, నేను ప్రతి దివసావసానమున యీన నీవు పోయిన చక్కి చూపులట్టె పఱపుచు ప్రణాలనట్టె తెఱచు ఎదురుచూచు నీకొఱకు, నాయొడ కొఱకు.

ఎప్పటికి, నీ వెంకటచలం"

వెంకటచలం చదువుకున్నాడు. అతని కర్థమయిన మాటలు కొద్దిగానే కనబడ్డాయి.

"నేను రాసినట్టురాయరా అంటే యిద్రూ నువ్వు రాసింది! అసలిది ఆమె కర్థమౌతుందా! పైగా ఆయనెవరిదో కాపీ కొట్టానని తెలిస్తే ఎంత అప్రతిష్ఠ!"

"కూర్చోవోయ్! ఆమెకి సాహిత్య పరిచయం టెస్టులో పాతిక్కి యిరవై రెండున్నర మార్కు లొచ్చాయనుకుంటున్నావేమిటి, యిది రాసిందెవరో తెలియడానికి! తెలిసినాగానీ, అంతటి మహాకవులెన్నింటో ముందిని నువ్వు చదివి అర్థంచేసుకుని ప్రయోగించ గలుగుతున్నావంటే నీమీద ఎంత అభిమానం చూపెడుతుందో తెలుసా! అలా కాకుండా, యిది నువ్వే రాశావనుకుంటాం, అమాంతం పడిపోయి లేవరుగా — అన్ కండిషనల్ — నీకు స్వరెండరయిపోతుంది. కాబట్టి, దీన్నే యిచ్చెయ్యి."

చలానికేం నచ్చలేదు. మళ్ళీ రాయమన్నాడు, యింకో 'సింపుల్' ప్రేమలేఖని.

"నా హార్టు హాటుల్లో విహరించే వైట్ నీ సెటు నా డిరెటు. నిన్ను మిన్న కాన నున్న వైట్ రెడ్ ప్లయిట్. మానులేని నెటు. నీ అర్బిట్ లో నేనొక నాటిలైటు. ఎప్పటికో నీ చెంతకు నా రిటర్న్ ప్లయిట్!

నీ
చలం"

"బొత్తిగా గిరీశం ఉవాచ అన్నట్టుందిరా!" విసుక్కున్నాడు చలం.

"అయితే నీ యిష్టం వచ్చినట్టు చేసుకో నావల్ల కాదు".

చలానికేం పాలుపోలేదు. తను వ్రాసే మాటలు, తన హృదయంలోంచి ఆమె హృదయంలోనికి వంపే యింజక్షన్ మాదిరి పని చేయాలి. చివరికి తనే వ్రాయదలచినవాడై గదిలోకి పోయాడు.

మూడుగంటలు ఏకాగ్రతతో కృషిచేశాక తయారుచేసిన డ్రాఫ్టుని పదిసార్లు లోపల, పైన చదువుకుని ఎక్కడలేని సంతోషంతో నిట్టూర్చాడు, చలం.

"నా కలలో గుడికట్టుకున్న దేవత వని ప్రేమదేవతకి,

గడిచిన ఏడు రోజులూ రోజుకి పదిసార్లు చొప్పున రతమైనేని నా హృదయపరిధులు పెనుచూపుల మహోడలు చేల్చి, ముత్యం నీవి చేసుకున్న ఓ అపర తీవి సుందరి!

ప్రపంచమే నీలో మూల లోలోనే తేలు తున్న భూకంపాలు, హైడ్రోజన్ బాంబ్ల గురించిన వైగం వింటున్నాను. అంతులేని బీభత్సం జరుగుతోంది. ఏమిటేమిటో పోరి, యివన్నీ కాకతాళీయంగా జరిగిపోయేవనుకున్నా - ప్రకృతిలో జరుగుతున్న ప్రతిదీ వింతగానే తోస్తుంది. సూర్యుని చుట్టూ తిరిగే వెందుకు కర్కాటికి భూమి తనచుట్టూ తను తిరగక పోకుండా సూర్యునిచుట్టూ ఎందుకు తిరగాలి? యిలాంటి వాటికి సమాధానాలు ఆలోచించుకున్నా వాటివిలువ కన్న దూరా అర్థం కానేలేదు.

యిప్పుడిప్పుడే కొద్దికొద్దిగా తెలుసుకుంటున్నాను. యీ నాడు నా హృదయములో రేగే పెనుతుఫానులకి యీ బడబానల కల్లోలాలన్నీ చిన్నవైపోతున్నాయి! నా గుండెలో మంటని నీకు సూక్ష్మంలో తెలియ జెయ్యాలనుకుంటే సూర్యుడంత వేడిగా ఉంటున్నాను! నా మదిలో అలోచన లెప్పుడూ నీ చుట్టూనే పరిభ్రమిస్తున్నాయి. యింతటి తాపం ఎలా భరించను!

అక్కడికీ పాపం, శరత్ చంద మామ, శ్రావణ మేఘాలు, వాసంత సమీరం, హేమంత తుషారంలాంటివన్నీ యీ వేడిని తగ్గించాలని వాయశక్తులా కృషి చేస్తూనే ఉన్నాయి, అయినా అసలు కారణం నువ్వు కరుణ చూపనిదే ఏం లాభం!

చలం"

వెంటనే రాముం దగ్గరకివెళ్ళి, అర్థ పేపరుమీద ఎడమవైపు పైభాగంలో రెండు అతులమధ్య గులాబీ పువ్వు నీ రంగుల్లో చెక్కించి, ఉత్తరాన్ని యిందీయనివులో అందంగా వ్రాయించాడు చలం.

తెల్లారాక గడ్డం మన్నాగీసి ట్రిమ్ గా తయారయ్యాడు. అపురూపేని పాటే అతని చెవుదల రొదచేయసాగింది. గుండె

> ఒకడు — టైమ్ ఎంతయింది అంటారా! కొద్దిరోజులుగా నా వాచీ నడవడంలేదండీ.
>
> మరొకడు — పోనీ చెప్పాం కొనలేకపోయారా!
>
> — ఎస్. వి. గోపాలకృష్ణ (పాలకొండ)

# ప్రేమాయణం

గొంతుకలో కొట్లాడింది. తిన్నగా వెళ్ళి ట్రాన్స్‌ఫార్మర్ దగ్గిర నిలబడ్డాడు.

ఆమె సరిగ్గా పదుంబావు కాగానే ఒక్కసారి దిగి నడిచివస్తూ, దూరాన్నుంచే యితన్ని చూసి నవ్వుతుంది. చలం మరోసారి సద్దుకుని, ముని వేళ్ళతో ప్యాంటుమీది కనపడని మరకల్ని దులుపుతున్నాడు. దగ్గిరకొస్తోన్న చలాన్ని చూసి, "ఒకటి" అంది ఆమె.

"ఇదే 'పది' కూడా." చలం చేతులు వణుకుతూంటే కాగితం ఆమెకిచ్చేసి గబగబ అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయాడు.

ఈ నూతన పరిణామానికి ఆశ్చర్యపడి నడిచే ఆమె, ఎవరన్నా చూశారేమోనన్న బెంగతో నాలుగు దిక్కులూ పరికించి చూశాక, అతనికేసి మరోసారి చూసి వృత్తాల మధ్య జాడించింది ఉత్తరాన్ని.

మర్నాడుదయం చలం కొద్దిగా అనుమానించాడు అక్కడ నిలబడ్డానికి. కాని ఇంతదనుక వచ్చినాక ఇక సందేహాలెందుకని ప్రశ్నించుకున్నవాడై, ఎలాగైనా ఆమె ఒంటరిగానే ఉంటుందిగదానని ధైర్యం తెచ్చుకుని మామూలుగా నిల్చున్నాడు.

ఆమె తిరిగివచ్చింది; వెళ్ళిపోయింది.

తనని దాటిపోతున్న ఆమెని చలం ఆత్రుతగా ఒకసారి చూశాడు. కొరుకుతున్న పెదవుల్ని ఓ క్షణం ఉంటూ నాలుగడుగులు ఆమె వెనకే వెళ్ళాడు. ఇంతలో ఆమె వెయిట్రెస్‌తో ఏదో మాట్లాడుతూండడం, తనని చూపెట్టి ఓ కాగితం యివ్వడం జరిగింది. గుండెలు బిగబట్టుకుని నిలబడి ఆ సమాధానం అందుకున్నాడు చలం.

"చలంగారికి,

చిన్నప్పుడు జాగ్రఫీ మేష్టారు చెప్పినప్పుడు అర్థంకాని ఎన్నో విషయాలు మీరు చెప్పాక ఇప్పుడు అర్థమైపోయినై. మీ భూగోళం పాఠాలు వినాలనే ఉంది. మీ కేపేరుతో పిలిచినా అభ్యంతరం లేదు గాని, నా పేరు మాత్రం—

కాంతమ"

చలం ఆ మాటు లెస్సు మప్ఫై సార్లు చదివాడు. కప్పు కాఫీ తాగి కాంటీన్‌లో అరగంట కూర్చుని ఆలోచించాడు. యింతకీ ఓ పుస్తకమన్నట్టు, లేదా—అంతుబట్ట లేదతనికి.

రూంకి వెళ్ళి రాజాకి చూపెట్టాడు, దానికి భాష్యం చెప్పమని.

అంతా చదివాక రాజా చలం భుజం గట్టిగా చరుచుకొట్టి, అన్నాడు, "యింకేం మిక్కిరా, మిక్ యూనివర్సిటీ, మిసెస్ చలం కాబోతూంది. ఒక పెద్ద పార్టీ యిచ్చెయ్యి. యిన్ యాంటిసిపేషన్."

"ఉండరా, అదేదో తిన్నగా లేందే యిక్కడ."

"యింకేం ఉండాలిరా, పిచ్చినాయనా. ప్రేమ కబుర్లు తరవాత యింతేలే. ఓ కాయన ప్రియురాలికి ఏమని రాశాడో తెలుసా! 'నా వాళ్ళ మధ్య సమాధిలో చేరడం నీకిష్టమేనా!' అని ఒకే లైను వ్రాశాడు. 'సరే', అని జవాబొచ్చింది తమిమని. అలాగే, 'నీ భూగోళం పాఠాలు వింటాను, అంటే, 'నీతో ఉంటాను', అన్నమాటే."

* * *

సరిగా అర్నెల్లతర్వాత, సరిగా అలాంటి టీపార్టీలోనే, చలం అన్నాడు గర్వంగా.

"చూశావురా. అనాడు నువ్వన్నావు, ప్రేమించలేదేం అని. అనాడు ఒక్క ప్రేమించడమేమిటికి పెళ్ళి కూడా చేసేసుకున్నాం!"

నారాయణరావు నిరసనగా చూశాడు.

"ఏడిశావు! ఆ అమ్మాయి నీ మేనమామ కూతురన్నావుగా! యింక ప్రేమేమిటికి వల్లకాడు!"

"ఎక్కడిదో, దూరంలే. ఆమె చెప్పిందాకా నాకసలు తెలియనే తెలియదు!"

"ఎలా అయితేనేం? నీకు తెలియక పోయినా నువ్వామెని ప్రేమించాననుకోక పోయినా ఆమెతోనే గదా నీ పెళ్ళయింది?"

"అయితేనేం, నేపడిన గాథరా, వేదన, వాటంతోనాల ప్రేమవ్రతం మాటేమిటి?"

వట్టి మోత! ఉత్తి వృణ్యానికి తిప్పలు బడ్డావు. చివరికి నువ్వు చేసుకున్నది భక్తమామూలు పెళ్ళి! అసలు నువు ప్రేమేమిట్రా! ప్రేమించేప్పుడు నీకులం మతంతో సంబంధం లేకుండా మరో తెగకి చెందిన అమ్మాయిని ప్రేమించాలి—అప్పుడే నువ్వొక సంస్కారివన్నమాట. నీకన్న వయస్సులో పెద్దదాన్ని ప్రేమిస్తే నీ సంస్కారం విలువ రెండింతలు హెచ్చవుతుంది. నీ జాతికి భాదకూడా చెందని దాన్ని ప్రేమించావంటే, నువ్వొక నాగరికుడివి కావాలి. ఇతరదేశాబ్దపు ఉత్తరానికి పూర్తిగా చెందినవాడవన్నమాట. అసలు పెళ్ళి, ప్రేమ ఈ రెంటికీ ముడిపెట్టకూడదోయ్! పెళ్ళి ఎక్కడైతే ఉందో అక్కడ ప్రేమ లేదన్నమాట. అవునా! మరి, ఇందులో ఏవిధంగా చూసినా నీది ప్రేమెలా అవుతుంది చెప్పు?"

చలానికి జ్ఞానోదయం అయింది; కాని చాలా ఆలస్యంగా అయింది.


"డామిట్!" అనుకున్నాడు చలం. ★


## కావలెను

ప్రఖ్యాత దర్శకునిచే తీయబడు ఒక భారతీయ చిత్రములో ముఖ్య పాత్రలలో నటించుటకు, బాల బాలికలు కావలెను. ఆకర్షణీయమగు చతుర్థ కళాకారులకు మంచి అవకాశము. ఢిల్లీ, బొంబాయి, మద్రాసు మరియు కలకత్తా లలో ఇంటర్వ్యూ జరుపబడును. స్వయముగా వచ్చువారు నిరాకరించబడుదురు. ఎన్నికోబడిన తరువాత రెండు సంవత్సరముల కాంట్రాక్టు ముఖ్య అవసరము. వివరములకు వ్రాయండి:

**Screen Art Productions**
(Producers and Distributors)
Gopal Nagar, AMRITSAR.






నంజనగూడు కొనువారలకు ఒక అద్భుతమగు ఒక ప్లాస్టిక్కును అహ్వానించెదము.